క్లుప్తంగా

గ్రూప్-1 విజేతకు సన్మానం



పాన్‌గల్: మండలంలోని బుసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎస్‌ఐ, గ్రూప్-1 విజేత సుజాతను శనివారం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నాగయ్యగౌడ్, పీఎస్ హెచ్‌ఎం చెన్నప్ప, ఉపాధ్యాయ బృందం, మొగులయ్య, రాము, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంబలి కేంద్రం ప్రారంభం

కొత్తకోట రూరల్: మండలంలోని పామాపురం గ్రామంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు పటేల్ రాంరెడ్డి సోదరుడు మాజీ సర్పంచ్ క్రీ.శే.చంద్రశేఖర్‌రెడ్డి, తల్లిదండ్రులు క్రీ.శే పటేల్ బుచ్చమ్మ, బాలకిష్టారెడ్డి జ్ఞాపకార్థం గ్రామంలో ఏర్పాటు చేసిన అంబలికేంద్రాన్ని ఎస్‌ఐ ఆనంద్ ప్రారంభించారు. కార్యక్రమంలో పామాపురం పీఏసీఎస్ చైర్మన్ వాసుదేవారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, ఈశ్వరయ్య సాగర్, రవీంద్రనాథ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

అప్రమత్తతతో ప్రమాదాలకు అడ్డుకట్ట

ఆత్మకూర్: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా కస్తూర్బాగాంధీ పాఠశాలలో శనివారం ఫైర్ సిబ్బంది విన్యాసాలు ప్రదర్శించారు. స్టేషన్ ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రమాదం సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విన్యాసాలతో క్లుప్తంగా వివరించారు. కార్యక్రమంలో సిబ్బంది సంజీవరెడ్డి, నాగార్జున్, శ్రీనునాయక్, నర్సింహారెడ్డి, రాముడు, సందీప్‌రెడ్డి, భానుచందర్‌రెడ్డి, వెంకటనర్సయ్య, మోహన్ పాల్గొన్నారు.

రూ.50 వేల విరాళం

గోపాల్‌పేట: స్థానిక కోదండ రామస్వామి ఆలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి కుమారుడు ఆదిత్యారెడ్డి రూ.50వేల విరాళం అందించారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శేఖర్, నాగన్నగౌడ్, వెంకటయ్యయాదవ్, లక్ష్మణ్, శివన్న, పార్థసారధి తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లి ఆలయానికి..

ఆత్మకూర్: పట్టణంలోని రాజవీధిలో పెద్దమ్మతల్లి ఆలయ పునఃనిర్మాణం కోసం ఓరుగంటి కిషోర్, ప్రవీణ్ రూ.50 వేల విరాళాన్ని నిర్వాహకులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ డాక్టర్ శ్రీధర్‌గౌడ్, రవియాదవ్, వాస్తు పండితుడు రమాకాంత్, బాలకృష్ణ, నాగేష్, సుదర్శన్‌శెట్టి తదితరులు ఉన్నారు.

బస్సు నడపాలని డీఎంకు వినతి

ఖిల్లాఘనపురం: మండల కేంద్రం నుంచి తెల్లవారుజామున మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి బస్సును పునరుద్ధరించాలని శనివారం బీజేపీ మండల అధ్యక్షుడు బుచ్చిబాబుగౌడ్ ఆధ్వర్యంలో నాయకులు వనపర్తి ఆర్టీసీ డీఎంకు విన్నవించారు. 20 ఏళ్లుగా ప్రతిరోజు ఉదయం ఐదు గంటలకు మండలం కేంద్రం నుంచి వనపర్తికి ఒకటి, మహబూబ్‌నగర్ మరో బస్సు వెళ్లేవని వారు డీఎం వేణుగోపాల్‌కు వివరించారు. కానీ కొన్ని రోజులుగా మహబూబ్‌నగర్‌కు వెళ్లే బస్సును రద్దు చేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో దశరథం, గోపి ముదిరాజ్, గుర్రం శివ పాల్గొన్నారు.

కాంగ్రెస్, సీపీఎం వర్గాల మధ్య ఫ్లెక్సీ రగడ

అమరచింత: నందిమళ్లలో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన కార్యక్రమం సందర్భంగా శనివారం సీపీఎం నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ విషయంలో కాంగ్రెస్, సీపీఎం నాయకులు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. తమ గ్రామానికి బీటీ రహదారి కావాలంటూ 70ఏళ్ల నుంచి ప్రజలు విన్నవిస్తున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోలేదని, కేవలం తమ ఆందోళన కార్యక్రమాల ద్వారానే బీటీ రోడ్డుకు నిధులు మంజూరయ్యాయని సీపీఎం నాయకులు కట్టిన ఫ్లెక్సీపై స్థానిక కాంగ్రెస్ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. తమ ఎమ్మెల్యే చొరవతోనే నిధులు వచ్చాయని వాదనకు దిగడంతో కాసేపు సభాస్థలి వద్ద ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు జోక్యం చేసుకుని ఇరువురిని సముదాయించడంతో సమస్య సద్దుమనిగింది.

బాలుడికి వాతలు.. పోలీసులకు ఫిర్యాదు

మదనాపురం: పక్కింటికి ఆడుకోవాడానికి వెళ్లిన బాలుడిని సలాకీతో ఓ మహిళ కాల్చిన ఘటన శనివారం మండల కేంద్రంలో వెలుగులోకి వచ్చింది. పోలీసుల వివరాల ప్రకారం.. కర్ణాటకలోని యాదగిరి జిల్లాకు చెందిన కవిత, అయ్యప్ప దంపతులు కుమారుడు పరశురాంతో కలిసి ఏడు నెలల క్రితం జీవనోపాధి నిమిత్తం మండల కేంద్రానికి వచ్చారు. శుక్రవారం సాయంత్రం పరశురాం ఇంటి పక్కన ఉన్న గంగ ఇంట్లోకి వెళ్లి ఆమె కుమార్తె అక్షితతో ఆడుకుంటున్నాడు. ఈ క్రమంలో గంగ మరో మహిళతో సలాకీని స్టవ్ మీద వేడిచేసి బాలుడి పిరుదులతో పాటు అంతర్గత అవయవాల మీద కాల్చారు. దీంతో గాయ్యాలయ్యాయి. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ శేఖర్‌రెడ్డి తెలిపారు.

ఐక్యత కోసమే 'రన్ ఫర్ జీసస్'



కొత్తకోటలో ర్యాలీ చేపడుతున్న ఎంబీ చర్చి సభ్యులు



గద్వాలలో..

గద్వాలటౌన్: గుడ్ ఫ్రైడే, ఈస్టర్ వేడుకలను పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన 'రన్ ఫర్ జీసస్' శనివారం ముగిసింది. గద్వాలలో నిర్వహించిన 'రన్ ఫర్ జీసస్' కార్యక్రమాన్ని పలువురు పాస్టర్లు జెండా ఊపి ప్రారంభించారు. స్థానిక ఎంబీ మిస్సా చర్చి నుంచి ప్రారంభమైన రన్ స్థానిక ఎంబీ ఒలివ చర్చి వరకు సాగింది. ఈ సందర్భంగా పాస్టర్ చార్లెస్ శాంతిరాజ్ మాట్లాడుతూ.. యేసుక్రీస్తు పునరుత్థానానికి మన విశ్వాసానికి పునాది అని, ఇది మరణం, నిత్యజీవంపై విజయాన్ని సూచిస్తుందన్నారు. కార్యక్రమంలో చైర్మన్ ప్రభుదాసు, సెక్రెటరీ సైమన్‌సుధాకర్, సంఘ పెద్దలు కృపయ్య, పాల్, దుబ్బన్న, ఇమ్మానియేల్, పృథ్వీ, ప్రసాద్, డానియల్ తదితరులు పాల్గొన్నారు.

అయిజ: క్రైస్తవుల ఐక్యత కోసమే రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అలంపూర్ డివిజన్ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రెవరెండ్ శ్యాంసన్ పేర్కొన్నారు. శనివారం అలంపూర్ చౌరస్తా నుంచి అయిజ పట్టణంలోని ఎంబీ చర్చి వరకు అలంపూర్ డివిజన్ పాస్టర్స్ అసోసియేసన్ ఆధ్వర్యంలో మోటార్ సైకిళ్లపై శాంతియుత ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో చీఫ్ పాట్రిన్ రెవరెండ్ ఇమ్మానుయేల్, సెక్రెటరీ రెవరెండ్ శామ్యూల్, జాయింట్ సెక్రెటరీ రెవరెండ్ డేనియల్, ట్రెజరర్ ఏసేపు, ఈసీ సభ్యులు జయన్న, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోట: యేసుక్రీస్తు మరణ పునరుత్థానాన్ని స్మరించుకుంటూ రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంబీ సియోను సంఘ కాపరి రెవరెండ్ మెన్నోసైమన్, హెబ్రోన్ కాపరి, చైర్మన్ కృపయ్య, మార్కెట్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, కార్యదర్శి నిక్సన్, బోయేజ్, ఆనందం, సుభాష్, మంద ప్రశాంత్, శ్యామ్ సుందర్, రత్నం, ప్రసాద్, కొమ్ము సుజ్ఞానం, ఫోటో రమేష్, బాబు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

'రైతులు ఫార్మర్ ఐడీలు పొందాలి'



రైతులకు సూచనలు చేస్తున్న ఎంఏఓ జనార్దన్

అయిజ: ఆధార్‌తో దేశంలోని ప్రతి పౌరుడికి గుర్తింపు ఇచ్చినట్లుగానే ప్రతి రైతుకు 11 నెంబర్లతో కూడిన విశిష్ట సంఖ్య (యూనిక్‌కోడ్)ని కేటాయించాలని కేంద్ర పభుత్వం నిర్ణయించిందని, ప్రతి రైతు ఫార్మర్ ఐడీని పొందాలని మండల వ్యవసాయ అధికారి జనార్థన్ అన్నారు. శనివారం మండలంలోని పులికల్ గ్రామంలో వ్యవసాయ అధికారులు, రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఏఓ మాట్లాడుతూ.. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈ ప్రాజెక్టును చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రతి రైతు తనకు ఉన్న భూములకు సంబంధించిన వివరాలను ఈ ఫార్మర్ రిజిస్టర్‌లో పొందపరుస్తుందన్నారు. రెవెన్యూ శాఖ ద్వారా సేకరించిన భూ యాజమాన్య వివరాలను రైతు ఆధార్ సంఖ్యను అనుసంధానం చేయడం ద్వారా ఈ ఫార్మర్ ఐడీని కేటాయిస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ అనుసంధానం చేస్తారన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన పథకాలైన రైతు భరోసా, రుణమాఫీ తదితర రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఫార్మర్ రిజిస్టర్‌కు ఏ రకమైన సంబంధం లేదని పేర్కొన్నారు. రైతు విశిష్ట సంఖ్య (ఫార్మర్ ఐడీ)ని పొందుటకు రైతుల ఆధార్, భూ యాజమాన్య పాస్ పుస్తకం, ఆధార్‌కు లింక్ చేయబడిన మొబైల్ నెంబర్ తీసుకొని సమీపంలోని వ్యవసాయ అధికారిని ఈనెల 22వ తేదీ నుంచి సంప్రదించాలని కోరారు.

సహజ వ్యవసాయంపై అవగాహన

రైతులు విచక్షణ రహితంగా ఎరువులు, పురుగు మందులు వాడడం వలన భూమి సహజ స్వభావం కోల్పోతుందని, తద్వారా పర్యావరణం దెబ్బతింటుందని, పంట దిగుబడి గణనీయంగా దెబ్బతింటుందని, రైతులు సహజ వ్యవసాయంపై అవగాహన పెంచుకోవాలని మండల వ్యవసాయ అధికారి జనార్దన్ రైతులకు పలు సలహాలు, సూచనలు చేశారు. సమావేశంలో పులికల్, సింధనూరు క్లస్టర్ల ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలపై పెరిగిన నమ్మకం

- మండలం నుంచి 92మంది విద్యార్థులు గురుకులకు ఎంపిక



ప్రతిభ చూపిన విద్యార్థులతో ఎంఈఓ, హెచ్‌ఎంలు, తల్లిదండ్రులు

పాన్‌గల్: మండలంలోని వివిధ పాఠశాలల నుంచి గురుకుల పాఠశాలలకు 92 మంది విద్యార్థులు ఎంపిక కావడంతో మండల ప్రభుత్వ పాఠశాలలపై మరింత నమ్మకం పెరిగిందని ఎంఈఓ శ్రీనివాసులు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో గురుకుల సీట్లు సాధించిన విద్యార్థులు, హెచ్‌ఎంలకు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ గురుకులాల ప్రవేశం కోసం ప్రైవేట్‌గా కోచింగ్ తీసుకుంటే ఒక్కొక్క విద్యార్థిపై రూ.50 వేలు ఖర్చు అవుతుందని, తమ ఉపాధ్యాయ బృందం కృషి ఫలితంగా పేద కుటుంబాల తల్లిదండ్రులకు ఆర్థిక భారం తగ్గిందన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు మోడల్స్, హెచ్‌ఎంలకు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



కుటుంబ సభ్యులతో ఏపీ రిటైర్డ్ ఆర్టీఐ కమిషనర్ కాకర్ల చెన్నారెడ్డి

అలంపూర్: అలంపూర్ క్షేత్ర ఆలయాలను ఏపీ రిటైర్డ్ ఆర్టీఐ కమిషనర్ కాకర్ల చెన్నారెడ్డి కుటుంబ సమేతంగా శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు బాలబ్రహ్మేశ్వర స్వామి, జోగుళాంబ అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం పలికారు.

బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించాలి



కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న హిందూ ధార్మిక సంఘాల నాయకులు

గద్వాలటౌన్: పశ్చిమ బెంగాల్‌లో రాక్షస పాలన కొనసాగుతుందని.. హిందువులే లక్ష్యంగా జిహాదీలు కొనసాగిస్తున్న హింసను అరికట్టాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు ఫణిమోహన్ రావు, బజరంగ్‌దళ్ ప్రాంత సహ ప్రముఖ్ వెంకట్, హిందూ ధర్మప్రసార సమితి జిల్లా సంయోజక్ జగదీశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. బెంగాల్‌లో హిందువులపై జరుగుతున్న హింసను నిరసిస్తూ శనివారం వీహెచ్‌పీ ఆధ్వర్యంలో హిందూ ధార్మిక సంఘాల నాయకులు ఆందోళన చేపట్టారు. స్థానిక సంతాన వేణుగోపాల్‌స్వామి ఆలయం నుంచి ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హిందువులపై జరుగుతున్న మారణకాండను నిలువరించడంలో మమతా బెనర్జీ సర్కార్ ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టరేట్ అధికారికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో విజయ్‌కుమార్, మల్లికార్జున్, మనోజ్‌రెడ్డి, భాస్కర్, వెంకటేష్, ప్రసన్నచార్యులు, నర్సింహులు, మదన్‌మోహన్, మణి, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల సాధనకు దేశవ్యాప్త సమ్మె



మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి సురేష్

వనపర్తి రూరల్: కార్మిక వర్గ హక్కుల సాధన కోసం మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేసేందుకు యావత్ కార్మిక వర్గం సన్నద్ధమవుతుందందని తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి సురేష్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో కాంట్రాక్ట్ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత మరింత వేగంగా ప్రభుత్వ రంగ సంస్థలను దివాళా తీయించి ప్రైవేటు పరం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాలను సవరణల పేరుతో కార్మికుల భవిష్యత్‌ను అంధకారంలోకి నెడుతున్నారని ఆరోపించారు. ధరల స్థిరీకరణ మరచిపోయి విచ్చలవిడిగా పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ నిత్యవసరాల ధరలు పెంచుతూ ప్రజలపై మోయలేని భారాలు మోపుతున్నారని వాపోయారు. కార్యక్రమంలో నరసింహ, నరేందర్, ఆంజనేయులు, మహేష్, నాగరాజు కుమార్, రాజేష్, వెంకటయ్య, కళావతి, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

కేసు నమోదు

ఇటిక్యాల: ఓ వ్యక్తి మృతిపై కేసు నమోదైన ఘటన స్థానిక పోలీస్‌స్టేషన్‌లో చోటు చేసుకుంది. ఎస్‌ఐ వెంకటేష్ కథనం మేరకు.. మండలంలోని చాగాపురం గ్రామానికి చెందిన మౌలాళి (54) అదే గ్రామంలోని బస్టాండ్ వద్ద శనివారం ఉదయం అనుమానస్పద స్థితిలో మృతి చెందాడు. ఈ క్రమంలో నాలుగు రోజుల కిత్రం అదే గ్రామానికి చెందిన కుర్వ బస్సమ్మ రాత్రి సమయంలో ఆరుబయట నిద్రించగా.. ఆమెతో మౌలాలి మాట్లాడుతుండగా బస్సమ్మ కుమారుడు నర్సింహులు మా అమ్మతో ఎందుకు మాట్లాడుతున్నావు అంటూ కర్రతో దాడి చేసి గాయపరిచాడు. నర్సింహులు దాడి చేయడం వల్లే తన మామ మృతి చెందాడని అల్లుడు షేక్ షావలి చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

కిక్కిరిసిన ఆదిశిలా క్షేత్రం



మల్దకల్: ఆదిశిలా క్షేత్రమైన స్వయంభూ లక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయం శనివారం భక్తులతో కిక్కిరిసింది. అర్చకులు మధుసూదనాచారి, రమేషాచారి, రవిచారి స్వామివారికి అభిషేకాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. సద్దలోనిపల్లి కృష్ణస్వామి, పాల్వాయి అడవి ఆంజనేయ స్వామి, కుర్తిరావులచెర్వు గట్టు తిమ్మప్పస్వామి ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రామచంద్రారెడ్డి, బాబురావు, అర్చకులు నాగరాజుశర్మ, చంద్రశేఖర్‌రావు, అరవిందరావు, వాల్మీకి పూజారులు తిమ్మప్ప, నర్సింహులు, ఆలయ సిబ్బంది ఉరుకుంద, రంగస్వామి, కృష్ణ, శివమ్మ, రాము, శ్రీను, చక్రి తదితరులు పాల్గొన్నారు.

రజతోత్సవ సభతో రాజకీయాల్లో పెనుమార్పులు



వెంకటాంపల్లిలో మాట్లాడుతున్న గట్టుయాదవ్

ఖిల్లాఘనపురం: వరంగల్‌లో ఈ నెల 27న జరిగే బీఆర్‌ఎస్ రజతోత్సవ సభతో రాష్ట్ర రాజకీయాల్లో పెనుమార్పులు చోటు చేసుకుంటాయని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్ అన్నారు. శనివారం మండలంలోని వెంకటాంపల్లి, అల్లమాయపల్లి, మల్కిమియాన్‌పల్లి, సల్కెలాపురం, సోళీపురం తదితర గ్రామాల్లో రజతోత్సవ సభ సన్నాహక సమావేశాలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీఎంపీపీ కృష్ణానాయక్, సామ్యనాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, రాళ్ల కృష్ణయ్య, బాలీశ్వర్‌రెడ్డి, కురుమూర్తియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోట రూరల్: బీఆర్‌ఎస్ రజతోత్సవ సభతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఖతం కాక తప్పదని బీఆర్‌ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ జోస్యం చెప్పారు. శనివారం పెద్దమందడి మండల కేంద్రంతో పాటు జగత్‌పల్లి, మనిగిల్ల, అల్వాల, చిన్నమందడి గ్రామాల్లో రజతోత్సవ సభ సన్నాహక సమావేశాలు నిర్వహించి, సభకు సంబంధించిన వాల్‌పోస్టర్లు విడుదల చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వేణుయాదవ్, రఘుపతిరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, బాలరాజు, సింగిల్ విండో ఉపాధ్యక్షుడు కుమార్‌యాదవ్, నాగేంద్రయాదవ్, రాము, కోట్ల వెంకటేష్, శివగౌడ్, లక్ష్మణ్‌గౌడ్, సేనాపతి తదితరులు పాల్గొన్నారు.

మండలస్థాయి క్విజ్ పోటీలు

అయిజ: మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు గణితం, సైన్స్ సర్కిల్స్ అంశాలపై మండల స్థాయి క్విజ్ పరీక్ష నిర్వహించారు. మండలంలోని వివిధ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నుంచి 40 మంది విద్యార్థులు క్విజ్ పోటీకి హాజరయ్యారు. కార్యక్రమంలో జెడ్పీహెచ్‌ఎస్ ఇన్‌చార్జ్ హెచ్‌ఎం రాజేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాయులు భాస్కర్, జ్యోతి, మంజువాణి, ప్రభుదాస్, తిమ్మప్ప, లక్ష్మీనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉండవెల్లి: మండల కేంద్రంలోని పాఠశాలలో పలు పాఠశాలల విద్యార్థులకు రాష్ట్రీయ ఆవిష్కార్ అభియాన్ ఆధ్వర్యంలో గణితం, సైన్స్ సర్కిల్ అంశాలపై శనివారం మండల స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. 15 మంది విద్యార్థులు పోటీలో పాల్గొనగా.. ప్రతిభ చూపిన వారిని జిల్లా స్థాయికి ఎంపిక చేసి నిర్వహిస్తారని ఎంఈఓ రామకృష్ణ తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రజిని, ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

రెండు బైక్‌లు ఢీ: ఇద్దరికి తీవ్ర గాయాలు

ఎర్రవల్లి: జాతీయ రహదారిపై రెండు బైక్‌లు ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలైన ఘటన శనివారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. అలంపూర్ మండలంలోని భీమవరం గ్రామానికి చెందిన రాము, గద్వాల మండలంలోని అనంతాపురం గ్రామానికి చెందిన జగదీశ్వర్‌రెడ్డి తమ బైక్‌పై ఎర్రవల్లి నుంచి కర్నూల్ వైపు వెళ్తున్నారు. ఈ క్రమంలో జాతీయ రహదారిపై పొగాకు కంపెనీ సమీపంలో రోడ్డు దాటుతున్న ఓ లారీ డ్రైవర్‌ను ఢీకొట్టి, వీరు కిందపడ్డారు. వారి వెనక నుంచి మరో బైక్‌పై వస్తున్న ఇద్దరు వ్యక్తులు వారిని ఢీకొట్టి వారిపై పడటంతో రాము, జగదీశ్వరెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం వారిని అంబులెన్స్ ద్వారా కర్నూల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

జీపుపై నుంచి కిందపడి..

వీపనగండ్ల: మండలంలోని గోవర్ధనగిరి సమీపంలో దేవరి నర్సింహ జీపులో ప్రయాణిస్తూ శనివారం అదుపు తప్పి కిందపండడంతో తీవ్ర గాయాలయ్యాయి. పెబ్బేరు పట్టణానికి వెళ్లిన వెలగొండ గ్రామానికి చెందిన దేవరి నర్సింహ తిరుగు ప్రయాణంలో జీపు మధ్య సీట్లలో కూర్చొని ప్రయాణిస్తుండగా అదుపు తప్పి కింద పడ్డాడు. దీంతో తీవ్ర గాయాలపాలవగా చికిత్స కోసం జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్‌ఐ రాణి తెలిపారు.

తడి, పొడి చెత్త నిర్వహణపై అవగాహన



వనపర్తిటౌన్: మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని 25, 33వ వార్డుల్లో తడి, పొడి చెత్తపై ప్రజలకు సిబ్బంది అవగాహన కల్పించారు. మెప్మా సిబ్బందితో కలిసి ఆయా వార్డుల్లో ఇంటింటికీ తిరుగూ గులాబీ పువ్వులు ఇస్తూ తడి, పొడి చెత్తను వేరువేరుగా మున్సిపల్ చెత్త సేకరణ వాహనాల్లో వేయాలని కోరినట్లు మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో మెప్మా సిబ్బంది బాలరాజు, యువరాజు, సరస్వతి, ఆర్పీలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

డయాలసిస్ కంటైనర్ ఏర్పాటు

ఆత్మకూర్: స్థానిక కమ్యూనిటీ హెల్త్‌సెంటర్‌లో రూ.25 లక్షల నిధులతో డయాలసిస్ కంటెయినర్ ఏర్పాటు చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు రహ్మతుల్లా తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి నిధులతో శనివారం కంటనైర్ ఆస్పత్రికి చేరిందన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీను, దామోదర్, సాయిరాఘవ, మణివర్ధన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

గట్టు: చిన్నోనిపల్లె పునరావాస సమస్యలు పరిష్కరించాలని ధరూరులో జరిగిన కార్యక్రమంలో రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి బాధితులు తీసుకొచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్‌కుమార్, చిన్నోనిపల్లె నిర్వాసితులు శ్రీనివాసులు, నర్సింహులు, జమరాంగౌడు, వెంకటేష్, తిమ్మారెడ్డి, వెంకటేష్‌గౌడ్ ఉన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి

అయిజ: మండల బీజేపీ కార్యాలయంలో శనివారం మండల అధ్యక్షుడు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో మండల స్థాయి సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ.. దేశంతో బీజేపీకి, ప్రధాని మోదీకి ఉన్న ఆదరణ చూసి ప్రజలు స్వచ్ఛందంగా పార్టీ సభ్యత్వాలు తీసుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో రమాదేవి, వెంకటేష్, ఆంజనేయులు, లక్ష్మణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

అలంపూర్: మండలంలోని లింగనవాయినుంచి కర్నూలు జిల్లాలోని హోటళ్లకు అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని ఆటోలో తరలిస్తుండగా ఎలాంటి అనుమతి పేపర్లు లేకపోవడంతో ఆటోను పట్టుకున్నారు. కర్నూలు జిల్లా కల్లూరు మండలం పెద్దపాడు గ్రామానికి చెందిన కురువ మదుభాబు అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి నాలుగు క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని అలంపూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఎస్‌ఐ వెంకటస్వామి తెలిపారు.

పరీక్ష పత్రాల పరిశీలన

మానవపాడు: మండలంలోని బోరవెల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం ఎంపీడీఓ భాస్కర్, ఎంఈఓ శివప్రసాద్ ఆధ్వర్యంలో ఎస్‌ఏ-2 పరీక్ష ప్రశ్నాపత్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎస్‌ఏ-2 పరీక్షకు సంబంధించి విద్యార్థులు రాసిన జవాబు పత్రాలను ఉపాధ్యాయులు వాల్యువేషన్ చేశారా.. లేదా అని ప్రశ్నించారు. వాటిని కంప్యూటర్‌లో నమోదు చేయాలని సూచించారు. విద్యార్థులకు ఈ నెల 23న ప్రోగ్రెస్ రిపోర్ట్‌ను ఇవ్వాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విద్యులత, మాధవి, బీసన్న పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

మల్దకల్: పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని మండల పశువైద్యాధికారులు వినయ్‌కుమార్, ఉష రైతులకు సూచించారు. శనివారం మండలంలోని పెద్దపల్లి, కుర్తిరావులచెర్వు, పాల్వాయి గ్రామాల్లో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో మొత్తం 526 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు సిబ్బంది పేర్కొన్నారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది రాజేంద్ర, యుగంధర్‌రెడ్డి, గోవర్ధన్, అర్జున్‌సింగ్, రామాంజనేయులు, రాము, రామేశ్వరయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.

రైతుల పడిగాపులు ఇంకెన్నాళ్లు!



ధరూరు: మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారు. యాసంగిలో వరి కోతలు పూర్తి చేసిన రైతులు 15 రోజులుగా ధాన్యాన్ని సెంటర్‌కు తీసుకొస్తున్నారు. అయినా కొనుగోళ్లు ప్రారంభించకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో అన్ని మండలాల్లో సెంటర్లను ప్రారంభించి ధరూరులో ఎందుకు ప్రారంభించడం లేదని ప్రశ్నిస్తున్నారు. అధికారులు, పాలకుల తీరుపై అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

చిన్నారుల ఎదుగుదలపై ప్రత్యేక దృష్టి



కొన్నూరులో చేతుల పరిశుభ్రతపై అవగాహన



సంగినేనిపల్లిలో..

వనపర్తి రూరల్: అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారుల ఎదుగుదలపై టీచర్లు ప్రత్యేక దృష్టి సారించాలని సీడీపీఓ బాలీశ్వరి సూచించారు. పోషకాహార వారోత్సవాల సందర్భంగా ఆమె శనివారం పెబ్బేరు మండలంలోని సూగూరు అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను లబ్ధిదారులకు వివరించారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన చేశారు. కార్యక్రమంలో ఏసీడీపీఓ ఝాన్సీలక్ష్మి, హెచ్‌ఎం మల్లికార్జున్, అంగన్‌వాడీలు స్వరూపరాణి, శ్యామల, సావిత్రి, మంజుల పాల్గొన్నారు.

కొత్తకోట రూరల్: మండలంలోని కనిమెట్ట అంగన్‌వాడీ కేంద్రం-1లో శనివారం చిన్నారుల తల్లులు ఇంటి నుంచి పోషకాహారం కలిగిన లంచ్‌బాక్స్‌లను తీసుకొచ్చి ఒకరికొకరు పంచుకున్నారు. కార్యక్రమంలో చిన్నారుల తల్లులు యాదమ్మ, మమత, స్వప్న, సంధ్య పాల్గొన్నారు.

ఆకుకూరలపై అవగాహన

వీపనగండ్ల: ఆకుకూరలను ప్రతిరోజు ఆహారంలో చేర్చుకోవడం ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని అంగన్‌వాడీ టీచర్లు అన్నారు. మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో గర్భిణులు, బాలింతలు క్రమతప్పకుండా పండ్లు, కూరగాయలు తినాలని అంగన్వాడీ కేంద్రాల్లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కృష్ణమ్మ, రాధ, పారిజాత, మాధవి, చంద్రకళ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మదనాపురం: మండలంలోని కొన్నూరు మొదటి అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భారతి ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం చేతుల పరిశుభ్రతపై మహిళలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు శారద, విజయలక్ష్మి, ఆశావర్కర్లు, తల్లులు గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.



మానవపాడులో..

ఆత్మకూర్: మున్సిపాలిటీలోని ఖానపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ లక్ష్మమ్మ ఆధ్వర్యంలో చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే తిప్పడంపల్లి పీహెచ్‌సీ వైద్యులు గర్భిణులు, బాలింతలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీలత, హెల్త్ సూపర్‌వైజర్ సురేందర్‌గౌడ్, అంగన్‌వాడీ టీచర్లు యాదమ్మ, సంధ్యారాణి, విజయలక్ష్మి, రాణి, రఫీఖాభాను, ఖాజీయాబేగం, మాధవి, హసీనాబేగం, ప్రభావతి, కృష్ణవేణి, రమాదేవి ఉన్నారు.

అక్షరాభ్యాసాలు, సీమంతాలు..

మానవపాడు: గర్భిణులు క్రమం తప్పకుండా పోషకాహారం తీసుకోవడం ద్వారా పుట్టే బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్, సీడీపీఓ సుజాత సూచించారు. శనివారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ సెంటర్ 2లో చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన, గర్భిణులకు సీమంతాలు చేశారు కార్యక్రమంలో సూపర్‌వైజర్ లక్ష్మీదేవి, ఆరోగ్యకేంద్ర సూపర్‌వైజర్ చంద్రన్న పాల్గొన్నారు.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

ఎస్.రాజేందర్ గౌడ్, ACM - 9618066349
గద్వాల - కె.రీలాంజనుడు - 9642913894
అలంపూర్/అయిజ - ఎస్.నాగార్జున్ రెడ్డి - 91828 20045
టోల్‌ఫ్రీ నెం. : 1800 270 1083

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు :

జబ్బార్ లాల్ : 9553955603